**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 05-03-2025 | సంపుటి : 11 | సంచిక : 52 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## వైసీపీ సమాజానికి హానికరం.. సభలో పయ్యావుల సీరియస్ కామెంట్స్



అమరావతి, మార్చి 4: వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌సభలో సంచలన కామెంట్లు చేశారు. బడ్జెట్‌పై రిప్లై ప్రారంభించిన మంత్రి.. వైసీపీపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు మంత్రి పయ్యావులు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమసపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. బక్కోడి బువ్వను లాక్కొని బలిసిపోదామంటే కుదరదని.. గత ప్రభుత్వం బక్కోడి బువ్వను లాక్కొనే ప్రయత్నం చేసింది కాబట్టే.. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. "లిక్కర్ , సిగరెట్ పై వేసే స్టాట్యటరీ వార్నింగ్‌లాగా వైసీపీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాన్ని శాసన సభ్యులు జనం లోకి తీసుకువెళ్ళాలి. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెష్టమెంట్‌లో చేయాలి... ప్రోడక్టవిటీ పెంచాలి. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతం పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా. అప్పుపుట్టే సామర్థ్యం పెరిగితే ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టే శక్తి పెరుగుతుంది. 2014-19 మధ్య ఇరిగేషన్‌లో 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. విడిపోతే పడిపోతాం అని అనుకున్నాం అయితే చంద్రబాబు నిలబెట్టాడు పరుగుపెట్టించారు. గత అయిదేళ్లలో వైసీపీ ఏం చేసింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి నీటి కోసం విజ్ఞప్తులు వచ్చేవి. అయితే ఇప్పుడు కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లల నుంచి వస్తున్నాయి" అని మంత్రి తెలిపారు.ఆర్థిక పరిస్థితిపై ప్రజెంటేషన్..రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో ప్రజెంటేషన్ ఇచ్చారు పయ్యావుల. వచ్చే ఆదాయమెంత.. పెడుతున్న ఖర్చులు ఎంత అంటూ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి రూ.154065 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే.. ఖర్చు రూ.154971 కోట్ల రూపాయలుగా ఉందన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్‌పై లోకేష్ కీలక ప్రకటన

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం ఉదయం ఐదవ రోజు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో డీఎస్సీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థి తుల్లో మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు.తిరిగి ఈ ప్రభుత్వంలో ఉపాధ్యాయ భర్తీ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక ఇవ్వనుందని చెప్పారు. వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శించారు. టీడీపీ పాలనలోనే



70 శాతం ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని మండలిలో మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు.అలాగే.. మండలిలలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా విద్యుత్ చార్జీలపై పెంపుకు సంబంధించి శాసనమండలిలో ఆ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టతనిచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచలేదని.. పెంచబోదని తేల్చిచెప్పారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్ మోహన్ రెడ్డిదే అని మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ ఆరోపణలు సత్యదూరమైనవన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజలను వైసీపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని గుర్తుచేశారు. విద్యుత్ చార్జీలను వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడుగడం ఒక వింత పరిస్థితి అంటూ వ్యాఖ్యలు చేశారు.పీపీఏలను రద్దు చేసి, పెట్టుబడిదారులను బెదిరించి, భయపెట్టింది వైసీపీ నాయకులే అని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెగావాట్ విద్యుత్ అధికంగా ఉత్పత్తి చేయలేదన్నారు. విద్యుత్ సంస్థల డబ్బును బేవరేజ్ కార్పోరేషన్‌కు మళ్లించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 65 శాతం విద్యుత్ కొనుగోళ్లు తగ్గించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాయితీలను కూడా సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## వైసీపీ తెచ్చిన దిశా చట్టానికి చట్టబద్ధత ఉందా..: హోంమంత్రి అనిత




అమరావతి: ఏపీ శాసనమండలి లో దిశా చట్టం, దిశా యాప్ పై అధికార... ప్రతిపక్ష నేతల మధ్య మాటలు యుద్ధం జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత ) మాట్లాడుతూ.. గత (వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాల్లో దిశా యాప్‌ను మగవారితో కూడా బలవంతంగా ఫోన్లో ఎక్కించారని.. దిశా చట్టమంటూ... చట్టబద్ధతలేని ఓ చట్టాన్ని తెచ్చారని తీవ్రస్థాయిలో విమర్శించారు. దిశా యాప్ ద్వారా ఎంతమందికి రక్షణ కలిగిందో విపక్ష సభ్యులు చెప్పాలని హోం మంత్రి డిమాండ్ చేశారు. అసలు దిశా చట్టానికి చట్టబద్ధత ఉందా.. లేదా.. అనేది విపక్ష సభ్యులు చెప్పాలన్నారు.అలాగే రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అధికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నది.. హోంమంత్రి వంగలపూడి అనిత వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి, డ్రగ్స్ నిరోధించడానికి.. నిందితులపై ఉక్కుపాదం మోపడానికి సీఎం చంద్రబాబు దానికి సంబంధించిన అధికాంలతో సమావేశమయ్యారని.. ప్రత్యేకంగా ఒక ఈగల్ వింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానికి ప్రభుత్వం జీవోఎంఎస్ నెం. 145 ఇచ్చిం దని, దీనికి బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించడం జరిగిందని హోంమంత్రి తెలిపారు.

## మండలిలో బొత్సకు మంత్రి లోకేష్ సవాల్

అమరావతి, మార్చి 4: ఏపీ శాసనమండలి సమావేశాల్లో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నడిచింది. వీసీల రాజీనామా అంశంపై మండలిలో రగడ చోటు చేసుకుంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లను బెదిరించారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై మండలిలో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేశారు మంత్రి లోకేష్ వైస్ ఛాన్సలర్‌లు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్టు ఇచ్చిన లేఖలను లోకేష్ సభలో చూపించారు. బెదిరించినట్టు లేఖల్లో ఎక్కడుందని మంత్రి ప్రశ్నించారు. మొత్తం 12 మంది వైస్ ఛాన్సలర్ల రాజీనామా చేశారని.. ఆ రాజీనామాలను గవర్నర్ ఆమోదించారని లోకేష్ తెలిపారు.అంతకుముందు రాజీనామా చేసిన వైస్ ఛాన్సలర్ల విషయంపై కూడా విచారణ జరపాలని బొత్స కోరారు. బెదిరించకపోతే ఇంతమంది ఎలా రాజీనామా చేశారని ప్రశ్నిస్తూ... మీరు దీనిపై విచారణకు ఆదేశించాలని మండలిలో ఎమ్మెల్సీ కోరారు. బొత్స వ్యాఖ్యలపై మంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో రికార్డులు తీయాలని.. ఆ రికార్డ్‌లో టీడీపీ ప్రభుత్వం బెదిరించినట్టు వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలను లోకేష్ ప్రస్తావించారు. వెంటనే తాము ఇచ్చిన ప్రివిలేజ్ నోటీస్‌ను ప్రివిలేజ్ కమిటీకి పంపాలని కోరారు. "బెదిరించి రాజీనామా చేయించారని మీ సభ్యులు ఆ రోజు అన్నారా? లేదా? అనేది చెప్పమనండి. బెదిరించలేదని నేను ఆధారాలు చూపించాను. అందువలనే ప్రివిలేజ్ మోషన్‌ను నేను మూవ్ చేస్తున్నాను" అని లోకేష్ తెలిపారు.ఇంగ్లీష్‌లో త్రెటెన్ అనే పదం ఉందా చూపించాలంటూ మండలిలో మంత్రి సవాల్ చేశారు. రాజారెడ్డి చెల్లెలు వైసీపీ నేత, ప్రసాద రెడ్డి వైసీపీ కార్యకర్త.... వీళ్లా వైస్ ఛాన్సలర్‌లు అని ప్రశ్నించారు. దమ్ముంటే వైస్ ఛాన్సలర్‌లు చేసిన రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఎక్కడైనా ఉందా నిరూపించాలన్నారు. వైసీపీ నేత బొత్స తమ సభ్యులను లేచి నుంచొని నిరసన చెప్పాలని కోరుతున్నారని ఈ సందర్భంగా లోకేష్ ఆరోపించారు. దీంతో టీడీపీ, వైసీపీ సభ్యులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. సభలో పరిస్థితి అదుపు తప్పడంతో సభను చైర్మన్ మోషన్ రాజు వాయిదా వేశారు




## రాష్ట్రాల వైఫల్య ఫలితమే అధిక ధరలు : సుప్రీంకోర్టు

ఢిల్లీ: అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రయివేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రయివేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది.



## సీఎంతో భేటీ.. ఆయనకు ఎమ్మెల్సీ ఖాయమేనా..

అమరావతి, మార్చి 04: ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఎమ్మెల్యే ఎన్నికల జాతర నడుస్తోంది. ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసి, ఫలితాలు వస్తుండగ.. ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం నడుస్తోంది. ఈ కోటాలో తమ సీటు కన్ఫామ్ చేసుకునేందుకు తెలుగు దేశం పార్టీలోని సీనియర్ నేతలంతా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు ఎమ్మెల్యే ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొడుతూ హంగామా చేస్తున్నారు.ఇదిలాఉంటే.. తాజాగా సీఎం చంద్రబాబుతో కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఎమ్మెల్సీ ఇస్తామనీ సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సీఎంను కొమ్మాలపాటి భేటీ కావడం.. ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు అర్థమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. భాష్యం ప్రవీణ్‌కు టికెట్ కేటాయించారు. దీనికి బదులుగా కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధినేతపై నమ్మకంతో.. ఎలాంటి వివాదం లేకుండా తన నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాలోని 7 స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారు. కొమ్మాలపాటి కష్టాన్ని గుర్తించిన అధిష్టానం.. ఆయనకు ఎమ్మెల్సీ కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది.ఏపీలో మొత్తం 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా.. జనసేన నుంచి నాగబాబు పేరు ఇప్పటికే ఫిక్స్ అయ్యింది. వంగవీటి మోహనరంగా పేరు కూడా ఎమ్మెల్సీగా ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. పిఠాపురం టీడీపీ నేత ఎస్ వి ఎస్ వర్మకు కూడా ఎమ్మెల్సీ ఖాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. అంటే.. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. 4 స్థానాలకు అభ్యర్థుల పేర్లు అనధికారికంగా ఖరారయ్యాయి.ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. నామినేషన్ల స్వీకరణకు మార్చి 10 చివరి తేదీ. మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మార్చి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి




సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.

ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన తేదీలు..

ఎన్నిక నోటిఫికేషన్ జారీ: మార్చి 3.

నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: మార్చి 10.

నామినేషన్ల పరిశీలన: మార్చి 11 వరకు.

నామినేషన్ల ఉపసంహరణ: మార్చి 13 వరకు.

పోలింగ్: మార్చి 20.. అదే రోజు సాయంత్రం 5 తర్వాత ఓట్ల లెక్కింపు.

# సంపాదకీయం

బుధవారం 05-03-2025

## జీడీపీతో పాటు తలసరి ఆదాయం పెరగాలి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దౌర్జన్యానికి, దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి.భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి.హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి.భారతదేశం స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, టెక్నాలజీ, హోటల్స్, టెలీ కమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జిడిపిలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జిడిపి వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి:` సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు.

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ

హైదరాబాద్, మార్చి 4, తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే.. ప్లాన్ ఃలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు.తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట.ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట.ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇరాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట.ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు.

ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నురు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

# గులాబీ భజనలో తీన్మార్ టీమ్

వరంగల్, హైదరాబాద్, మార్చి 4, అధికారంతమున చూడాలి అయ్య వారి చిత్రాలు.. ఈ సామెత కేవలం రాజకీయ నాయకులకే కాదు.. మీడియా అధిపతులకు.. యూట్యూబర్లకు కూడా ఇది వర్తిస్తుంది.. అందువల్లే నయా కాలంలో ప్రజలు ఎవరినీ నమ్మని పరిస్థితి నెలకొంది. మీడియాధిపతులు చెబుతున్న నీతులను.. ప్రసారం చేస్తున్న వార్తలను ఎవరూ విశ్వసించని దుస్థితి ఏర్పడింది.తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మొదట్లో వి6 ఛానల్ లో పనిచేసేవారు. ఆ తర్వాత క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను తాను అభివర్ణించుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంపై ఏకంగా యుద్ధమే ప్రకటించారు. ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి తీన్మార్ మల్లన్న పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొచ్చింది. పలుమార్లు కేసులు పెట్టింది. జైళ్లకు కూడా పంపించింది. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బయటికి తీసుకొచ్చారు. అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేర్పించారు. ఆ తర్వాత కొంతకాలానికే తీన్మార్ మల్లన్న బిజెపి నుంచి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ లో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు.కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మల్లన్న.. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దీనికి తీన్మార్ మల్లన్న సమాధానం చెప్పకపోవడంతో వేచి చూసిన పార్టీ అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఎండగట్టడం ప్రారంభించారు. ఇదే క్రమంలో భారత రాష్ట్ర సమితి కీలక నాయకులు కవిత, హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడిన మాటలకు ప్రయారిటీ ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. క్యూ న్యూస్ లో వస్తున్న వీడియోలను భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేయడం సరికొత్త చర్చకు కారణమవుతోంది. ఈ లెక్కన తీన్మార్ మల్లన్న భారత రాష్ట్ర సమితిలో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదట్లో బిజెపి.. తర్వాత కాంగ్రెస్.. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి.. అతి తక్కువ కాలంలోనే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా తీన్మార్ మల్లన్న నిలిచిపోతారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితికి భజన చేయడానికి తీన్మార్ మల్లన్న కంకణం పట్టుకున్నారని.. ఇకపై అదే పని చేస్తారని వారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పై విమర్శలు గుప్పిస్తున్నారు.

# కిషన్ వర్సెస్ రేవంత్



## ఎక్కడ చెడింది....

హైదరాబాద్, మార్చి 4, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదుర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర?రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్?2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, 'నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు.రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, 'కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్(ఐఅఖీ)ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటున్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు' అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సష్టించే ప్రయత్నం చేశారు.మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?' అని ప్రశ్నించారు. ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, 'తెలంగాణ కోసం రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీనపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన ఃఖీ, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, 'కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి? నిధులు తీసుకరాని దద్దమ్మ? నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?' అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు.ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, 'రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు' అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఈ విమర్శలు తెలంగాణ అభివద్ధి చుట్టూ కేంద్రీకతమై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్?బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# మెదక్ జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు

మెదక్, మార్చి 4, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రజలను కొద్దిరోజులుగా బర్డ్ ఫ్లూ వణికిస్తుంది. బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందడంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. చికెన్ ముక్కలేనిదే ముద్దదిగని వారుసైతం నెల రోజులుగా చికెన్ కు దూరమయ్యారు. అయితే, గత వారం రోజులుగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తగ్గుముఖం పట్టడంతో చికెన్ దుకాణాల వద్ద మాంసాహారుల క్యూ పెరుగుతోంది. ఫలితంగా ఇన్నాళ్లు తగ్గిన చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అయితే, తాజాగా.. 8వేల కోళ్లు మృత్యువాత పడటం కలకలం సృష్టిస్తోంది.రాష్ట్రంలోని సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఈ రెండు జిల్లాల్లో ఏకంగా ఎనిమిది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ లోని ఓ కోళ్ల ఫారంలో మూడు రోజుల్లో వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్ ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయన్న చర్చ జోరుగాసాగుతుంది. దీంతో స్థానిక ప్రజలు వణికిపోతున్నారు.కోళ్లు మృత్యువాత పడిన ఫారంను జిల్లా పశువైద్య అధికారులు సందర్శించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అయితే, కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. అంతేకాక.. మెదక్ జిల్లాలో మరో రెండు పౌల్ట్రీఫాంలలో వందల కోళ్లు మరణించడం గమనార్హం. మొత్తానికి బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గిపోయిందని చికెన్ షాపుల వద్దకు క్యూకట్టిన మాంసాహారాలకు మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వేల కోళ్లు మృత్యువాత పడటం ఆందోళనకు గురిచేస్తోంది.

# రివర్స్ గేర్ లో ఆర్మూర్ కార్

నిజామాబాద్, మార్చి 4, ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కపడుకోలేక పోతున్నారు.ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట.

# ప్రపంచ వీరుడు, కమ్యూనిస్టు యోధుడు, నాజీల బూజు దులిపిన నాయకుడు జోసెఫ్ స్టాలిన్ –నేడు ఆయన వర్ధంతి

హద్దులు దాటిన అత్యంత సామ్రాజ్యవాద కాంక్ష కలిగి ప్రపంచానికి ఒక శత్రువు గా మారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమి కొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలా చేసిన మహావీరుడు స్టాలిన్. నేడు సామ్రాజ్యవాదం ఉగ్రవాదం రూపంలో మన దేశాన్ని చుట్టుముడుతున్న అప్పుడు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశం ప్రపంచం పై పెత్తనం కొరకు వివిధ దేశాల పై దాడులకు ఎగబడుతున్న అప్పుడు మన దేశంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా మారాల్సి వస్తున్నప్పుడు స్టాలిన్ లాంటి మహా వీరుల చరిత్రను దేశాంతర బాహ్య శత్రువులను మట్టికరిపించిన తీరును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అది మాత్రమే కాదు ఒక సామాన్య చెప్పులు కుట్టేవాడి కడుపులో పుట్టిన స్టాలిన్ 12 ఏళ్ల పాటు సోవియట్ రష్యాను పాలించడం, ప్రపంచంలో అగ్ర దేశంగా నిలబెట్టడం వంటి పరిణామాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, ఎంతో ఉత్తేజకరం.స్టాలిన్ 18 డిసెంబర్ 1878లో జార్జియా లో జన్మించారు. ఈయన పూర్తి పేరు జోసఫ్ వవిస్సారి నోవిక్ స్టాలిన్. ఈయన 9 ఏళ్ల ప్రాయంలో పాఠశాలలో చేరారు.1888 నుండి 1894 వరకు పాఠశాల విద్యను అభ్యసించారు. స్టాలిన్ 15 ఏళ్ల వయసులో రష్యన్ జాతీయ వ్యామోహాన్ని బోధించే బోధనా ఆలయంలో చేరాడు. అక్కని పద్ధతులు చాలా కఠినతరంగా ఉండేవి నిషిద్ధ గ్రంథాలు చదివిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు. అయినప్పటికీ స్టాలిన్ నిషిద్ధ గ్రంథాలను అభ్యసించేవాడు. మార్క్స్ గ్రంథానికి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రభావంతో ఒక రహస్య సోషలిస్టు సంస్థలో చేరాడు. రైల్వే కార్మికులను సంఘటిత పరిచేందుకు తోడ్పడ్డాడు దానితో 1899లో బోధనఆలయం నుండి బహిష్కరించబడ్డారు. స్టాలిన్ ఒక మార్క్సిస్టు గా మారటం లో ఆ బోధనాలయం కఠిన ప్రవర్తన ప్రభావం చూపింది. స్టాలిన్ యొక్క తెగువకు తోటి కామ్రేడ్స్ స్టాలిన్ నామకరణం చేశారు. 1904లో ఏక్తారిన స్వానిడ్జ్ నో వివాహమాడాడు అని అనారోగ్య కారణంగా మూడేళ్ల అనంతరం మరణించింది. 1917వ సంవత్సరంలో సోషలిస్ట విప్లవం అనంతరం రెండుసార్లు మినిస్టర్ గా సేవలందించారు. 1917 నుండి 23 వా సంవత్సరం వరకు జాతులు కమిషార్ గా 1919 నుండి 1923 వ సంవత్సరం వరకు కార్మికులు మరియు రైతుల పరిశీలకులుగా పని చేశారు.



1922 నుండి 1953 వ సంవత్సరం వరకు అనగా తుది శ్వాస విడిచే వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా అనగా 31 సంవత్సరాలు చేశారు. ప్రధాన నిర్ణయ అధికారం గల పొలిట్బ్యూరోలో కొనసాగారు. 1941 నుండి ఆంధ్ర 53 వ సంవత్సరం వరకు సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు పరిపాలించిన జార్ చక్రవర్తుల ఆర్థికంగా వెనుకబాటు పట్టేలా చేశారు, వస్తు సంపద నశించి పోయింది, లేదు విద్యా వైద్యం అందుబాటులో లేదు, పరిశ్రమ లు లేమి, నైపుణ్యంగల కార్మికులు లేరు, రవాణా సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేవు ఇంతటి క్లిష్ట పరిస్థితుల నుండి మెరుగైన రష్యాను తీర్చిదిద్దటంలో లెనిన్ పాత్ర కీలకంగా ఉంది అయినప్పటికీ 1924వ సంవత్సరం లెనిన్ మరణంతో రష్యా కష్ట పరిస్థితిలో నెట్టివేయబడింది. అటువంటి సందర్భంలో స్టాలిన్ లెనిన్ శవాన్ని భద్రపరచి దాన్ని చూపిస్తూ ప్రజలని అభివృద్ధివైపు ప్రేరేపిస్తూ పాలన ప్రారంభించాడు. స్టాలిన్ దేశాధినేత అయిన అనంతరం మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాన్ని ప్రజల ముందు ఉంచాడు, సాహిత్యాన్ని విస్తృత పరచారు, బో లీషి వీక్ పార్టీచరిత్ర ను విశ్వవ్యాపితం చేశాడు. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రజల మధ్యన ఉంచారు. సోషలిజం సిద్ధాంతాన్ని విస్తృత పరచడం లో స్టాలిన్ పాత్ర కీలకమైనది. లెనిన్ యొక్క నూతన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించుటకు స్టాలిన్ పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రయత్నం చేశాడు. మొదటి పంచవర్ష ప్రణాళికను 1928వ సంవత్సరంలో ప్రారంభించి 1933 వరకు కొనసాగించాడు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యంగా పారిశ్రామికరణ పై దృష్టిసారించాడు. ఇనుము, బొగ్గు, పెట్రోలియం, ఉక్కు కర్మాగారాలు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్ శక్తి, ఆనకట్టల నిర్మాణం వంటి వాటి పై దృష్టిసారించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక 1933 వ సంవత్సరం నుండి ముద్దు 38 వ సంవత్సరం వరకు కొనసాగింది టీవీలో పారిశ్రామికీకరణ కొనసాగిస్తూ నిత్యవసర వస్తువులు ఉత్పత్తి అంతర్ రవాణా సౌకర్యాలు పరిచాడు.1938 వ సంవత్సరం లో మూడవ పంచ వర్ష ప్రణాళిక లో సాంకేతిక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. సహజ వనరుల వినియోగం వ్యవసాయ వృద్ధి కూడా ముఖ్యమైన వాటి గా పరిగణించాడు. దేశంలో నిర్బంధ ఉచిత విద్యా విధానం లోక తీసుకొచ్చాడు మహిళలకు సమాన అవకాశాలు రాజకీయంగా, శాసన పూర్వకంగా అమలుపరిచాడు. శ్రామికవర్గ నియంతృత్వం స్థాపన లక్ష్యంగా పాలను కొనసాగించాడు శాసన కార్యనిర్వాహక న్యాయ శాఖలను క్రమబద్ధీకరించాడు రష్యాను సోవియట్ సోషలిస్టు యూనియన్ రిపబ్లిక్ గా తీర్చిదిద్దాడు. సోవియట్ రష్యాను ప్రపంచ దేశాల్లో ఒక అగ్రరాజ్యంగా నెలకొల్పాడు.ఇదిలా ఉండగా అత్యంత సామ్రాజ్య కాంక్ష కలిగినటువంటి హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో భాగంగా1941వ సంవత్సరం లో నాజీ దళాలను రష్యా భూభాగంలోకి పంపించాడు లక్షలాది మంది సైనికులు ఏం చుట్టుముట్టారు అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో స్టాలిన్ సమయస్ఫూర్తితో ధైర్యంతో వ్యవహరించి 1944వ సంవత్సరంలో సోవియట్ సరిహద్దుల నుంచి జర్మనీ హిట్లర్ యొక్క నాజీ దళాలను తరిమి కొట్టాడు అప్పటికే ముస్సోలినీ వధించబడిన వార్త విన్నా హిట్లర్ తనకి అటువంటి పరిస్థితి రాకూడదని ముందు జాగ్రత్తగా ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ముస్సోలినీ అంతం తో ఫాసిస్టులు శకం, హిట్లర్ అంతం తో నాజీల శకం ముగిశాయి. మన ముందు తరాల వారి అనుభవాలు మనకు గుణపాఠాలు కావాలి. మనము నేర్చుకున్న పాఠాలు మన భవితవ్యాన్ని తీర్చిదిద్దాలి. యుద్ధం వద్దు శాంతి ముద్దు అని నినదించాలి. ఉగ్రవాద విష కోరాలనుండి బయట పడాలి. దేశ సమగ్రతకై కృషి చేయాలి. మనలో ఇంతటి ప్రేరణ నింపిన స్టాలిన్ 1953వ సంవత్సరంలో మార్చి 5 వ తేదీన మరణించారు.

## కారు కదిలేది ఎన్నడూ...




హైదరాబాద్, మార్చి 4, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిలో ఇప్పటికైనా మార్పు రాకపోతే పార్టీ మరొకసారి అధికారంలోకి రావడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆయన ఫాం హౌస్ కు మాత్రమే పరిమితమవుతూ క్యాడర్ ను నిరాశలోనే ఉంచుతున్నారు. సాధారణ ఎన్నికలు జరిగి ఏడాదికిపైగానే అవుతున్నప్పటికీ ఇంకా ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కాకపోవడంతో ఆయనలో మార్పు ఇక వస్తుందని ఇటు క్యాడర్, అటు ప్రజలు నమ్మేందుకు అవకాశం లేదు. ఏడాది నుంచి అప్పుడప్పుడు ఎన్నికలప్పుడు తప్పించి ఆయన జనంలోకి రాలేదు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పిదాలే పార్టీకి శాపంగా పరిణమించాయని చెబుతున్నారు.నేతలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నా ఆయన మాత్రం జనంలోకి రావడానికి ఇష్టపడటం లేదు. కేసీఆర్ గత ఎన్నికల్లో ఓటమిని ఊహించలేదు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని బలంగా నమ్మారు. రాష్ట్ర ఖజానాకు భారంగా పరిణమించినా అనేక పథకాలను ఆయన తీసుకు వచ్చి ప్రజల మనసును గెలుచుకోవచ్చని భావించారు. కానీ జనం ఆయనను నమ్మేలేదు. కేవలం సంక్షేమ పథకాలను చూసి మాత్రమే ఓట్లు వేయరన్న విషయం ఎన్నికల అనంతరం తెలిసి వచ్చింది. ఆయన వ్యవహార శైలి ఓటమికి ప్రధాన కారణం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా బయటకు రాకపోవడంతో పాటు వారిని కలిసేందుకు ఇష్టపడక పోవడంతో జనం తమ ఓటుతో తీర్పు చెప్పారు.. అయినా నేటికీ ఆయనలో మార్పు రాలేదు. జనంలో ఉండి వారి సమస్యలను వింటేనే దగ్గరవుతారు. ఏడాది వరకూ వెయిట్ చేశారంటే ఓకే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటుతున్నా ఫాం హౌస్ గడప దాటకపోవడంపై సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. అదిగో వస్తారు.. ఇదిగో వస్తారంటూ గులాబీ పార్టీకి చెందిన పత్రికల్లో కథనాలు రావడం మినహా ఆయన మాత్రం బయటకు తొంగి చూడటం లేదు. దీంతో పాటు అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం చేసిన కుటుంబ సభ్యులే ఇప్పుడు కూడా పార్టీలో కీలకంగా మారడం కూడా కొన్ని సామాజికవర్గాల వారికి మింగుడు పడటం లేదు. ఇప్పటికైనా కేసీఆర్ తన వైఖరిని మార్చుకుని పార్టీలో కొంత మార్పులు తెచ్చి, తాను మారితే తప్ప గెలుపు గురించి ఆలోచించకూడదని ఆ పార్టీ నేతలు డిసైడ్ అయినట్లే కనపడుతుంది.

## కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్

జైపూర్, మార్చి 4, )రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

### పరీక్షల్లో ఫెయిల్ అవుతుందనిఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మంచిర్యాల,మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామానికి చెందిన హాసిని (18) చెన్నూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివేది, చదువు ఇష్టం లేక ఇంటికి రావడంతో విద్యార్థిని తండ్రి ఆమెను బలవంతంగా మంచిర్యాలలోని ప్రైవేట్ కళాశాలలో చేర్పించాడు. అయితే ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో, ఫెయిల్ అవుతానని భయపడ్డ విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

## పడిపోతున్న ఫెర్టిలిటీ రేటు

హైదరాబాద్, మార్చి 4, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు క్రమంగా తగ్గుతోంది. ఇది భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గణనీయమైన ధోరణిని సూచిస్తోంది. ఫర్టిలిటీ రేటు అనేది ఒక స్త్రీ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందనే సూచిక. ఈ రేటు తగ్గడం వల్ల జనాభా వృద్ధి, సామాజిక?ఆర్థిక పరిస్థితులపై ప్రభావం పడుతుంది.తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, తెలంగాణలో ఫర్టిలిటీ రేటు 1.8కి పడిపోయింది. ఇది రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి (2014) గణనీయమైన తగ్గుదలను చూపిస్తోంది. 2015?16)లో ఈ రేటు 1.9గా ఉండగా, దీనికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (2011 సమయంలో) ఇది 1.8?2.0 మధ్య ఉండేది.నగరీకరణ: హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో జీవనశైలి మార్పులు, విద్య, ఉపాధి అవకాశాలు పెరగడం. విద్య, అవగాహన: మహిళల్లో విద్యాస్థాయి పెరగడం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన పెరగడం.వివాహ వయస్సు పెరుగుదల: ఆలస్యంగా వివాహాలు జరగడం వల్ల పిల్లల సంఖ్య తగ్గుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫర్టిలిటీ రేటు ఔఈఉబూ?5 ప్రకారం 1.7కి తగ్గింది, ఇది ఔఈఉబూ?4లో 1.8గా ఉండేది. దీని అర్థం ఈ రాష్ట్రంలోనూ జననాల సంఖ్య స్థిరంగా తగ్గుతోంది. ఈ రాష్ట్రంలో తగ్గుదలకు కారణాలు తెలంగాణతో సమానంగా ఉన్నప్పటికీ, కొన్ని అదనపు అంశాలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మార్పు: గ్రామీణ ప్రాంతాల్లో కూడా కుటుంబ నియంత్రణ పద్ధతుల వినియోగం పెరగడం.ఆర్థిక ఒత్తిడి: జీవన వ్యయం పెరగడం వల్ల చిన్న కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడం.ప్రభుత్వ విధానాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు మెరుగుపడటం.భారతదేశంలో జనాభా స్థిరీకరణకు అవసరమైన రీప్లేస్‌మెంట్ రేటు 2.1 కాగా, తెలంగాణ (1.8), ఆంధ్రప్రదేశ్ (1.7) రెండూ ఈ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయి. దీని వల్ల భవిష్యత్తులో జనాభా వృద్ధాప్యం సమస్య ఎదురవొచ్చే అవకాశం ఉంది.ఈ రెండు రాష్ట్రాల్లోనూ నగర ప్రాంతాల్లో ఫెర్టిలిటీ రేటు (తెలంగాణలో 1.7, ఆంధ్రప్రదేశ్‌లో 1.5) గ్రామీణ ప్రాంతాల కంటే (తెలంగాణలో 1.9, ఆంధ్రప్రదేశ్‌లో 1.8) తక్కువగా ఉంది.జనాభా సమతుల్యత సమస్య: ఫర్టిలిటీ రేటు ఇలాగే తగ్గితే, యువత సంఖ్య తగ్గి, వృద్ధుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.ఆర్థిక ప్రభావం: కార్మిక శక్తి తగ్గడం వల్ల ఆర్థిక వద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చు.సామాజిక మార్పులు: చిన్న కుటుంబాల వల్ల సాంప్రదాయ కుటుంబ వ్యవస్థలో మార్పులు రావచ్చు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు తగ్గడం విద్య, నగరీకరణ, ఆర్థిక అవసరాలు వంటి ఆధునిక జీవన శైలి కారణాల వల్ల జరుగుతోంది. ఇది స్వాగతించదగిన మార్పు అయినప్పటికీ, దీర్ఘకాలంలో జనాభా సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది.

## సీఎం మార్పు తప్పదా...

### వరుస కామెంట్స్ పై అనుమానాలు

హైదరాబాద్, మార్చి 4,తెలంగాణలో రోజురోజుకు రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఏ నేత ఏ బాంబు పేలుస్తాడో.. మంటలు రేపే మాటలు ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి. రాజకీయ పార్టీల్లో చోటుచేసుకునే పరిణామాలు కూడా ఊహించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో.. త్వరలోనే తెలంగాణ సీఎం మార్పు ఉంటుందని.. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్తగా నియామకమైన ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ వచ్చింది అదే పని మీద అంటూ బాంబు పేల్చారు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన ఏలేటి.. సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో అతి త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు ఉంటుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మిషన్ ఛేంజ్ టాస్క్ మీదనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీ ఇంఛార్జిగా వచ్చారంటూ కీలక కామెంట్ చేశారు. డిసెంబర్‌లోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారని సంచలన ఆరోపణ చేశారు. మీనాక్షి నటరాజన్ ను తీసుకురావడం వెనుక ఉత్తమ్ కే కీలక పాత్ర అని అన్నారు. రేవంత్ కి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనుక ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారనే చర్చ జరుగుతోందని మీడియాతో అన్నారు ఏలేటి.గతంలో తాను కాంగ్రెస్ లో పని చేశానని ఏలేటి గుర్తు చేశారు. ఢిల్లీలో తనకున్న సోర్స్, కాంగ్రెస్ ఇంటర్నల్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు తానీ వ్యాఖ్యలు చేశానన్నారు. డిసెంబర్ లో తెలంగాణ సీఎం మార్పు ఖాయమన్నారు. మీనాక్షి నటరాజన్ కు అదే టాస్క్ అప్పగించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఆమె వచ్చింది అదే పనిపై అన్నారు.ఇప్పటికే సీఎం కుర్చీ మీద భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారంటూ ఆరోపించారు. వనపర్తిలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా 20 ఏళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పారని ఏలేటి గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదమే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి చాలా ముఖ్యమంటూ ఎద్దేవా చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పిందని ఏలేటి విమర్శించారు. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్కచేయడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రుల పనితీరులోనూ చాలా మార్పులు వచ్చాయన్నారు. ఎవరికీ శాఖల మీద అవగాహన లేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు.. ఇలా అనేక పథకాలను గంగలో కలిపేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే కింద నెగిటివ్ అయ్యేలా మంత్రులు ప్రవర్తిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు.

## ఆ మూడు జిల్లాల్లే టాప్..

### తెలంగాణను పోషిస్తున్న ఆ మూడు

హైదరాబాద్, మార్చి 4, )తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.దేశ అభివృద్ధి స్థూల జాతీయ ఉత్పత్తి(జీడీపీ)పై ఆధారపడి ఉంటుంది. జీడీపీ పెరిగితే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ఏటా దేశంలో జీడీపీపై కేంద్రం నివేదిక విడుదల చేస్తుంది. రాష్ట్రాలు, జిల్లాల వారీగానూ కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక ఇస్తుంది. 2022?23 కు సంబంధించిన నివేదికను తాజాగా విడుదల చేసింది. ఇందులో తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.

రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌ను చుట్టుముట్టి ఉండి, ఐటీ కారిడార్‌లు (గచ్చిబౌలి, మాదాపూర్), పారిశ్రామిక ప్రాంతాలు (షామీర్‌పేట్), మరియు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలతో ఆర్థికంగా బలంగా ఉంది. ఇది ఎఈఈ?కలో రెండో స్థానంలో ఉండే అవకాశం ఉంది. జిల్లా జీడీడీపీ రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది.

హైదరాబాద్ జిల్లా

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని మాత్రమే కాకుండా ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా కూడా ఉంది. ఇక్కడ ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, మరియు సేవా రంగాలు రాష్ట్ర ఊఆఖలో దాదాపు 54% వాటాను కలిగి ఉన్నాయి. ఈ జిల్లా ఆర్థిక ఉత్పత్తిలో ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది. హైదాబాద్ జీడీడీపీ రూ.2.30 లక్షల కోట్లుగా ఉంది. రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది.

మెడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లాఈ జిల్లా హైదరాబాద్ మహానగర సమీపంలో ఉండి, ఐటీ, తయారీ రంగాలు, మరియు వాణిజ్య కార్యకలాపాలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉప్పల్, కుషాయిగూడ వంటి ప్రాంతాలు దీని ఆర్థిక వద్ధికి దోహదం చేస్తున్నాయి, దీనిని మూడో స్థానంలో నిలిపే అవకాశం ఉంది. జీడీడీపీ రూ.88,940గా ఉంది.

మిగతా జిల్లాలు ఇలా..

తెలంగాణలోని 'సోషియో?ఎకనామిక్ ఔట్‌లుక్ 2024' నివేదిక మరియు ఇతర విశ్వసనీయ వనరుల నుంచి?తీసుకున్న డేటా ఆధారంగా ర్యాంకులు

సంగారెడ్డి జిల్లాజీడీడీపీ: రూ. 35,717 కోట్లు

కారణం: పారిశ్రామిక అభివృద్ధి మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం.నల్గొండ జిల్లాజీడీడీపీ: రూ. 27,304 కోట్లుకారణం: వ్యవసాయం మరియు చిన్న తరహా పరిశ్రమలు.ఈ జాబితాలో టాప్ 5 జిల్లాలు మాత్రమే పేర్కొనబడ్డాయి, ఎందుకంటే ఈ జిల్లాలు ఆర్థికంగా రాష్ట్రంలో ప్రముఖంగా ఉన్నాయి. మిగిలిన జిల్లాల ఎఈఈ?క గణనీయంగా తక్కువగా ఉంటుంది,

ములుగు జిల్లా: రూ. 3,500 కోట్లు (చివరి స్థానంలో ఉండే అవకాశం).

# పోసానిపై 20కు పైగా కేసులు

## స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి



విజయవాడ, మార్చి 4, సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పథ్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పథ్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

# ఏపీలో రివెంజ్ పాలిటిక్స్

విజయవాడ, మార్చి4,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదు. ఇప్పుడు కొత్త తరహా పాలిటిక్స్ ను చూస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, విపక్షాలను కేసులతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక ఇది సంప్రదాయంగా కొనసాగే అవకాశముంది. పార్టీ నాయకత్వాలు ఊరుకున్నా, క్యాడర్ మాత్రం ఊరుకునేట్లు కనిపించడం లేదు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నుంచి పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నేతలను అరెస్ట్ చేసి జైల్లోకి పంపారు. ఇక క్యాడర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. అనేక అక్రమ కేసులు 2019 నుంచి 2024 మధ్య కాలంలో నమోదయ్యాయి.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు మాత్రం ఎందుకు ఊరుకుంటారు. చట్ట ప్రకారం అరెస్ట్ లు చేస్తామని చెబుతున్నప్పటికీ రివెంజ్ మాత్రం తప్పదన్న సూచనలు కూటమి ప్రభుత్వం బలంగా వినిపిస్తుంది. వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను కలవరపెడుతున్నాయి. అయితే అరెస్ట్ లకు నాడు టీడీపీ కానీ, నేడు వైసీపీ నేతలు కాని భయపడటం లేదు. ఇప్పటికే నందిగం సురేశ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిలు అరెస్టయ్యారు. వరస కేసులు నమోదు అవతుండటంతో ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారోనన్న టెన్షన్ ఉన్నప్పటికీ వైసీపీ నేతలు మానసికంగా తమ అరెస్ట్ తప్పదని సిద్ధమయినట్లే కనిపిస్తుంది.ఇటు టీడీపీ, వైసీపీ క్యాడర్ మాత్రం తగ్గడం లేదు. అరెస్ట్ చేయాల్సిందేనంటూ వత్తిడి తెస్తున్నారు. తమను ఇబ్బంది పెట్టిన వారిని వదలొద్దంటూ టీడీపీ సోషల్ మీడియాలో క్యాడర్ హెచ్చరికలు జారీ చేస్తుంది. పలానా వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలంటూ నేరుగా ప్రశ్నిస్తూ పార్టీ అధినాయకత్వానికే సవాళ్లు విసురుతుంది. అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని నిలదీస్తున్నారు. పేర్లు పెట్టి మరీ వారిని అరెస్ట్ చేయాలని, వారు అధికారంలో ఉండగా ఏలా మాట్లాడారో ఆ వీడియోలను తమ సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై కూడా వత్తిడి పెరుగుతందనే చెప్పాలి.ఇక వైసీపీ క్యాడర్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. కానివ్వండి.. అరెస్ట్ చేయండి.. మేం సిద్ధం.. తాము అధికారంలోకి రాగానే మీరు కూడా లోపలికి వెళ్లాల్సి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు. తాము కూడా బ్లూ బుక్ ను మెయిన్ టెయిన్ చేస్తున్నామని, అందరి పేర్లను నోట్ చేసుకుంటున్నామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను చూసి వైసీపీ అధినేత జగన్ కూడా తన దైన శైలిలో స్పందించారు. ఎవరినీ వదిలిపెట్టబోనని జగన్ పదే పదే హెచ్చరిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టబోమని, కొట్టారు తీసుకున్నామని, తిరిగి ఇవ్వడంగ్యారంటీ అని ప్రకటిస్తున్నారు. దీంతో ఎవరు అధికారంలోకి వచ్చినా మరొకరు జైలులోకి వెళ్లక తప్పని పరిస్థితి ఏపీలో నెలకొంది.

# ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు


విజయవాడ, మార్చి 4, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్థవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది.ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్లు టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి.మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్‌ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యలతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలాలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

# పడవ బోల్తా ఘటనలో ఇద్దరి మృతి..మరొకరు గల్లంతు

రాజమహేంద్రవరం,గోదావరి పుష్కర్ ఘాట్ వద్ద అదుపుతప్పి పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంలో రాజు, అన్నవరం అనే ఇద్దరి వ్యక్తుల మృతదేహాలను నదిలో సహాయ సిబ్బంది గుర్తించారు. ఇంకో వ్యక్తి ఆచూకీ కోసం సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 20 మంది లంకకు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.

# రుషికొండకు బ్లూ ఫ్లాగ్... కథేంటీ

విశాఖపట్టణం, మార్చి 4,విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. నిర్వహణపై ఫిర్యాదులు రావడంతో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిఖపట్నంలోని రుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ) సంస్థ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందని ఎఫ్.ఈ.ఈకి ఫిర్యాదులు వచ్చాయి.



ఈ నేపథ్యంలో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసన్తూ చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించటం, నడక దారి ధ్వంసం అవ్వటం వంటి కారణాల వల్ల బ్లూ ఫ్లాగ్ ట్యాగ్‌ను తొలగించారు.రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి..బీచ్ నిర్వహణను ప్రైవేటు సంస్థ గాలికొదిలేయడం, పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగానే ఇది జరిగింది..ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని, భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు..రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ ఉపసంహరణపై.. ఏపీ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదంపై ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదు.. తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించారని స్పష్టం చేసింది. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించింది. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత పునరుద్ధరిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.రుషికొండ బీచ్ వైజాగ్ రైల్వే స్టేషన్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్యాటకులను, స్థానికులను బాగా ఆకర్షిస్తుంది. ఈ బీచ్‌ను 'జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని కూడా పిలుస్తారు. భారతదేశ బ్లూ ఫ్లాగ్ బీచ్ మిషన్ నుండి రుషికొండ బీచ్‌కు ఎకో లేబుల్ 'బ్లూ ఫ్లాగ్' వచ్చింది. దాంతో ఈ బీచ్‌కు ఇప్పుడు గ్లోబల్ పర్యాటకం మ్యాప్‌లో స్థానం లభించింది..బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ వల్ల.. ఆయా ప్రదేశాల ప్రతిష్ట పెరుగుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌ల వద్ద భద్రతా చర్యలను పెంపొందిస్తాయి. లైఫ్ గార్డ్స్, ప్రథమ చికిత్స సౌకర్యాలు వంటివి అందుబాటులో ఉంటాయి.ఈ ట్యాగ్ వల్ల నీటి నాణ్యతను కాపాడతారు. నీటి నాణ్యతను పరీక్షించి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా చూస్తారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి.

# ఇక హైదరాబాద్ టూ శ్రీ శైలం... హ్యాపీ జర్నీ

కర్నూలు, మార్చి 4, తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రాజెక్ట్ వివరాలు..

హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్

మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు.

ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళ్తుంది.

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు.

ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం.

వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం

ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు.

30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

# అమరావతికి వైసీపీ జై...



విజయవాడ, మార్చి 4, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మూడు రాజధానుల నినాదం. ఈ నినాదంతోనే ఎన్నికలకు వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఈ నినాదం వల్లనే ఓడిపోయామని వారు అంగీకరించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏకైక రాజధాని.. అది కూడా అమరావతి అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లింది. ఘన విజయం సాధించింది. వచ్చే ఐదేళ్లలో అమరావతికి ఓ రూపు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో వైసీపీ విధానం ఏమిటన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. మార్చుకుంటారా ... మూడు రాజధానులకే కట్టుబడి ఉంటారా అని చర్చించుకోవడం ప్రారంభించారు. ఈ సమయంలో మాజీ మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో రాజధాని అంశంపై దుమారం రేగిన తర్వాత బొత్స సత్యనారాయణ ఇద తరహాలో బయట మాట్లాడారు. మూడు రాజదానుల విధానానికే కట్టుబడి ఉన్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బొత్స సూటిగా సమాధానం ఇవ్వలేదు. మూడు రాజధానుల విధానం అనేది అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇప్పుడు మళ్లీ తమపార్టీ మూడు రాజధానులకే కట్టుబడి ఉందా లేదా అన్నది తాము పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బొత్స సత్యనారాయణ .. కొద్ది రోజుల కిందట తమ విధానం మూడు రాజధానులేనని చెప్పారు. అయితే ఇప్పుడు ఆ విధానానికి కాలం చెల్లిందని.. మళ్లీ పార్టీలో చర్చిస్తామన్నారువైసీపీ 2019 ఎన్నికలకు ముందు రాజధానిని మార్చబోమని ప్రజలకు హామీ ఇచ్చింది. ఎన్నికలు అయ్యాక మూడు రాజధానులు అని చెప్పి విశాఖకు పాలనను తీసుకెళ్లాలని అనుకున్నారు. కానీ ఐదేళ్ల కాలంలో ఆ పని చేయలేకపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో వివాదాలు వచ్చాయి. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని ఇంకా అద్భుతంగా నిర్మిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్న విమర్శలు వచ్చాయి. అసెంబ్లీలో అమరావతిని ఏకగ్రీవంగా ఆమోదించి కూడా జగన్ .. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మార్చారని విమర్శలు వచ్చాయి. అయితే వైసీపీ మాత్రం ముందుకే వెళ్లింది. జ్యూడిషియల్ క్యాపిటల్ గా ప్రకటించిన కర్నూలులోనూ... ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటించిన విశాఖలోనూ వైసీపీకి ఒక్క సీటు కూడా రాలేదు. దాంతో ప్రజలకు ఆ నినాదం నచ్చలేదని అర్థమైంది. అయితే వైసీపీ ఎన్నికల తర్వాత మూడు రాజధానుల నినాదం ఎత్తడం లేదు. సమయంలో అమరావతికి కూడా వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. మద్దతుగా కూడా మాట్లాడటం లేదు. ఈ క్రమంలో బొత్స వ్యాఖ్యల ప్రకారం పార్టీలో చర్చించి అమరావతిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# నేటి నుండే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**-ఐదు నిమిషాల ఆలస్యం వరకూ అనుమతి**

**-సీసీ కెమెరాల నిఘాలో జరుగనున్న పరీక్షలు**

**-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

మంథని,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండీ ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథని లోని ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి.

పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు అర్ కోడ్ ను హాల్ టికెట్ల పై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది, మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నుండి 110 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

# ఆరోగ్య నిధి : నల్ల పసుపు మీ వంటింట్లో ఉంటే ఆరోగ్యం మీ వెంటే.. క్యాన్సర్‌తో సహా మాయం!




పసుపు అంటేనే ఆరోగ్యానికి మేలు చేసే దివ్య ఔషధం. అలాంటిది నల్ల పసుపు అంటే దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు. నల్ల పసుపు (బ్లాక్ టర్మెరిక్) చూడటానికి నలుపు రంగులో ఉన్నప్పటికీ, దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. సాధారణ పసుపులో ఉండే గుణాలే కాకుండా, నల్ల పసుపులో ప్రత్యేకమైన పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపులోని పోషకాలు, ఔషధ గుణాలు: నల్ల పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కణాలను నష్టం నుండి కాపాడుతుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా తగినంత మొత్తంలో లభిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: నల్ల పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నల్ల పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఎక్కడైనా వాపు, నొప్పి ఉన్నా, నల్ల పసుపు తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఇతర వాపు సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: నల్ల పసుపు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనది.

నల్ల పసుపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. నల్ల పసుపులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నమ్ముతారు. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: నల్ల పసుపు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు, చర్మంపై ఇతర సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడానికి నల్ల పసుపు ఉపయోగపడుతుంది. నల్ల పసుపును ఎలా ఉపయోగించాలి: నల్ల పసుపును కూరల్లో, పప్పుల్లో, ఇతర వంటకాల్లో సాధారణ పసుపులాగే ఉపయోగించవచ్చు. ఈ పొడిని పాలల్లో లేదా నీళ్లలో కలిపి తాగవచ్చు. చర్మ సమస్యల కోసం నల్ల పసుపు పేస్ట్‌ను చర్మంపై నేరుగా అప్లై చేయవచ్చు. నల్ల పసుపు క్యాప్సూల్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు. అయితే నల్ల పసుపు సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉపయోగించడం మంచిది.

# అందమైన విషం .. పచ్చబొట్టుతో హెచ్ఐవీ, హెపటైటిస్ ముప్పు.. జాగ్రత్త మరి!

పచ్చబొట్టు.. ఈ మాట వినగానే గుర్తొచ్చేది శరీరంపై అందంగా కనిపించే రంగురంగుల చిత్రాలు. ఇప్పుడు యువతలో ఇదొక ఫ్యాషన్‌గా మారిపోయింది. అయితే, ఈ సరదా వెనుక దాగి ఉన్న ప్రమాదాల గురించి ఎంతమందికి తెలుసు? తాజాగా కర్ణాటక ప్రభుత్వం వెల్లడించిన విషయాలు వింటే పచ్చబొట్టు వేయించుకోవాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. హెచ్ఐవీ, హెపటైటిస్.. పచ్చబొట్టుతో ప్రమాదం! కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్డు పక్కన అపరిశుభ్రమైన వాతావరణంలో వేసే పచ్చబొట్ల వల్ల హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. నాసిరకం రసాయనాలు కలిపిన పచ్చ ద్రావణం చర్మ పొరల్లోకి, నరాల్లోకి చేరి అనేక రోగాలకు కారణమవుతోందని ఆయన హెచ్చరించారు.విషపూరిత రసాయనాలు పచ్చబొట్టు వేసేటప్పుడు ఉపయోగించే సిరాలో ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నాయని ఆరోగ్య నిపుణులు గుర్తించారు. చర్మంపై మెరుపు కోసం వాడే కొన్ని రకాల రసాయనాలు, రింగర్ లాక్టేట్ ద్రావణాలు శరీరానికి హాని చేస్తున్నట్లు తేలింది. కర్ణాటకలో పరీక్షించిన 246 రింగర్ లాక్టేట్ బ్యాచ్‌లలో 113 నమూనాలు వినియోగానికి పనికిరావని తేలడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అసలేంటీ రింగర్ లాక్టేట్? రింగర్ లాక్టేట్ అనేది సాధారణంగా సెలైన్ రూపంలో వాడే ద్రావణం. వైద్య అవసరాల కోసం వినియోగించే ఈ ద్రావణాన్ని పచ్చబొట్టు సిరాలో కలుపుతున్నారు. అయితే, నాణ్యత లేని రింగర్ లాక్టేట్ ద్రావణాల వల్ల చర్మ సంబంధిత సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం ఏం చేస్తోంది? ఈ ప్రమాదాలను గుర్తించిన కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. రింగర్ లాక్టేట్ తయారు చేస్తున్న ఫార్మాస్యూటికల్స్ సంస్థలపై కేసులు నమోదు చేసింది. టాటూ ఇంక్‌లో ప్రమాదకర రసాయనాలను కలపకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది ఈ సూపర్ ఫుడ్స్‌తో సులువుగా బరువు పెరగండి!" పచ్చబొట్టు వేయించుకునే ముందు ఏం చేయాలి? పచ్చబొట్టు వేయించుకోవాలనుకుంటే, ఖచ్చితంగా లైసెన్స్ కలిగిన, నాణ్యమైన ప్రమాణాలు పాటించే స్టూడియోలను ఎంచుకోండి. స్టూడియోలో పరిశుభ్రత ఎలా ఉందో గమనించండి. సూదులు, ఇతర పరికరాలను స్టెరిలైజ్ చేస్తున్నారో లేదో తెలుసుకోండి. పచ్చబొట్టు కోసం ఉపయోగించే సిరా నాణ్యత గురించి ఆరా తీయండి. వీలైతే, దాని గురించి ముందుగానే తెలుసుకునే ప్రయత్నం చేయండి. మీకు ఏవైనా అనుమానాలుంటే, పచ్చబొట్టు వేసే వ్యక్తిని అడిగి నివృత్తి చేసుకోండి. జాగ్రత్తగా ఉండకపోతే.. అపరిశుభ్రమైన పద్ధతుల్లో, నాసిరకం రసాయనాలతో వేసే పచ్చబొట్లు చర్మ వ్యాధులకు కారణమవుతాయి. అంతేకాదు, హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా సోకే ప్రమాదం ఉంది. కాబట్టి, పచ్చబొట్టు వేయించుకునే ముందు అన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పచ్చబొట్టు వేయించుకోవడం అనేది వ్యక్తిగత ఇష్టం. కానీ, దానివల్ల కలిగే నష్టాల గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా, అపరిశుభ్రమైన చోట్ల పచ్చబొట్లు వేయించుకుంటే, అందం కోసం ఆరాటపడి ఆరోగ్యాన్ని పణంగా పెట్టినట్లే అవుతుంది.



# మెదడులో ప్లాస్టిక్ .. పరిశోధనలో విస్తుపోయే నిజాలు..!



మనిషి జీవితం ప్లాస్టిక్‌తో ఎంతగా పెనవేసుకుపోయిందంటే, అది లేని రోజు ఊహించుకోవడమే కష్టంగా మారింది. కానీ, ఈ ప్లాస్టిక్ వ్యామోహం మనల్ని, భావితరాలను ఎంత ప్రమాదంలోకి నెట్టేస్తుందో తెలుసా? ముఖ్యంగా, కంటికి కనిపించని సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు (మైక్రోప్లాస్టిక్స్) మన శరీరంలోకి, చివరికి అత్యంత సున్నితమైన మెదడులోకి కూడా చొరబడిపోతున్నాయని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. న్యూ మెక్సికో యూనివర్సిటీ చేసిన అధ్యయనం ఈ ప్రమాద ఘంటికలను మరింత బలంగా మోగిస్తోంది. మెదడులోకి చొరబడుతున్న ప్లాస్టిక్: మన మెదడు అత్యంత సున్నితమైన అవయవం. బయటి హానికారక పదార్థాలు మెదడులోకి ప్రవేశించకుండా 'బ్లడ్-బ్రెయిన్ బారియర్' అనే రక్షణ కవచం ఉంటుంది. అయితే, ఈ రక్షణ కవచాన్ని సైతం ఛేదించుకొని సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మెదడులోకి ప్రవేశిస్తున్నాయని న్యూ మెక్సికో యూనివర్సిటీ పరిశోధకులు గుర్తించారు. ఇది అత్యంత ఆందోళన కలిగిస్తుంది.పరిశోధనలో భాగంగా, 2016లో మరణించిన వారి మెదడు కణజాలాలను, 2024లో మరణించిన వారి మెదడు కణజాలాలను పోల్చి చూశారు. 2024 నాటికి మెదడులో సూక్ష్మ ప్లాస్టిక్ రేణువుల సాంద్రత 50 శాతం పెరిగినట్లు గుర్తించారు. అంటే, కేవలం ఎనిమిదేళ్ల వ్యవధిలోనే మెదడులో ప్లాస్టిక్ రేణువులు అంత భారీ మొత్తంలో పెరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు పరిశోధకులు. కాలేయం, మూత్రపిండాల వంటి అవయవాలతో పోలిస్తే మెదడులోనే ఈ రేణువులు అధికంగా ఉండటం గమనార్హం. మెదడుపై ప్లాస్టిక్ ప్రభావం: సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మెదడులో ఎలాంటి దుష్ప్రభావాలకు కారణమవుతాయనే దానిపై ఇంకా పూర్తిస్థాయి పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే, ప్రాథమిక పరిశోధనల ఆధారంగా కొన్ని ప్రమాదకరమైన అంచనాలు ఉన్నాయి . సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు అతి సూక్ష్మ రక్తనాళాల్లో పేరుకుపోయి రక్త ప్రసరణకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉంది. దీనివల్ల మెదడుకు అవసరమైన ఆక్సిజన్, పోషకాలు అందక మెదడు పనితీరు దెబ్బతినే అవకాశం ఉంది. అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులు: మెదడులోని నాడీ కణాలు నిరంతరం సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటూ ఉంటాయి. ఈ ప్రక్రియకు సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఆటంకం కలిగించే ప్రమాదం ఉంది. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం, ఇతర మెదడు పనితీరుపై ప్రభావం పడవచ్చు. మెదడులో ప్రోటీన్లు అసాధారణంగా పేరుకుపోవడం వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఈ ప్రక్రియను ప్రేరేపించే అవకాశం ఉందని భావిస్తున్నారు.' భవిష్యత్తు తరాలకు ప్రమాదం: ప్లాస్టిక్ కాలుష్యం అనేది నేడు మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో ఒకటి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించకపోతే, భవిష్యత్తులో మరిన్ని తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా, గర్భిణీ స్త్రీలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం మంచిది. ఎందుకంటే, సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు తల్లి నుంచి బిడ్డకు చేరే ప్రమాదం ఉంది. ఇది పుట్టబోయే బిడ్డ మెదడు ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. తక్షణ చర్యలు అవసరం: ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు, పరిశ్రమలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలి. ప్లాస్టిక్ ఉత్పత్తిని తగ్గించడానికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. పునర్వినియోగం చేయలేని ప్లాస్టిక్ ఉత్పత్తులపై నిషేధం విధించాలి. ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను అందుబాటులోకి తీసుకురావాలి. జనపనార, వెదురు, గాజు వంటి సహజ పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి. రీసైక్లింగ్ ప్రక్రియను మెరుగుపరచాలి. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ కాలుష్యం అనేది మానవాళి మనుగడకే ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ముఖ్యంగా, సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు మెదడులోకి ప్రవేశించి తీవ్ర అనారోగ్యాలకు కారణమవుతున్నాయనే విషయం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా మేల్కొని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోకపోతే, భవిష్యత్తు తరాలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

# ఆ మాంసం ఎక్కువ తింటే డయాబెటిస్ ముప్పు!

ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. డయాబెటిస్ మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారిలా తయారైంది. ప్రస్తుత మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం అంటే అనేక కారణాలు మనలను డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. అసలు డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ఎటువంటి కారణాలతో డయాబెటిస్ వస్తుంది అంటే. డయాబెటిస్ రావటానికి ఈ ఆహారం కారణం డయాబెటిస్ రావడానికి మనం తీసుకునే ఆహారం కూడా కారణమని అనేక అధ్యయనాలు తెలిపాయి. చాలామంది మాంసాహారాన్ని ఇష్టంగా తింటారు. రెడ్ మీట్ ను, ప్రాసెస్ చేసిన మీట్ ను తరచూ తినేవారు ఉన్నారు. అటువంటివారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు డయాబెటిస్ ఏ ఆహారం తినేవారికి ఎక్కువ వస్తుందని 20 దేశాలలో 31 అధ్యయనాలు చేశారు. రెడ్ మీట్ తినేవారిలో ఎక్కువ డయాబెటిస్ రిస్క్ ఆ అధ్యయనాలలో ప్రతిరోజు ప్రాసెస్ చేసిన రెడ్ మీట్ తినేవాళ్ళల్లో డయాబెటిస్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మొత్తం 19.7 లక్షల మంది పైన డయాబెటిస్ పరీక్షలు నిర్వహించిన వారు ఈ పరిశోధనలో ప్రతిరోజు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన మీట్ తీసుకున్న వారిలో 15% డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేల్చారు. అధ్యయనం తేల్చిందిదే ఇక ప్రతిరోజు 100 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తిన్న వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో 10 శాతం పెరుగుతుందని తేల్చారు. ఇక అలాగే 100 గ్రాముల పౌల్ట్రీ మాంసం తినే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో ఎనిమిది శాతం పెరిగిందని అధ్యయనంలో వెల్లడైంది. డయాబెటిస్ రాకుండా ఉండాలంటే ప్రాసెస్ చేస్తున్న రెడ్ మీట్ ను తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఈ మాంసం తినొద్దు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని 62% పెంచుతుందని అధ్యయనాలలో వెల్లడైనట్టుగా పేర్కొన్నారు. కనుక మాంసం ప్రియులు టైప్ టు డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసాన్ని తినకుండా ఉంటేనే మంచిది.





# సినిమా



## వేశ్య కథ ఉత్తమ ఆస్కార్ చిత్రంగా




97వ ఆస్కార్ అవార్డుల కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి ఉత్తమ చిత్రంగా 'అనోరా' అనే రొమాంటిక్ చిత్రం నిలిచింది. ఉత్తమ అవార్డుతో పాటు, మరో నాలుగు విభాగాల్లో అస్కార్ అవార్డులను దక్కించుకోవడం విశేషం. ఉత్తమ నటి, ఉత్తమ డైరెక్టర్, ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్ ప్లే, ఉత్తమ ఎడిటింగ్ ఇలా ఐదు విభాగాల్లో ఆస్కార్ వేడుకలో మెరిసింది 'అనోరా'. అయితే ఇది ఓ వేశ్య కథ కావడం విశేషం. రష్యాకి చెందిన కోటీశ్వరుడి కుమారుడు చదువుకోవడానికి ఆమెరికా వెళ్తాడు. అక్కడ అనుకోకుండా ఓ వేశ్యని కలుస్తాడు. వారం పాటు తనతో ఉండేలా ఆ వేశ్యతో డబ్బులిచ్చి అగ్రిమెంట్ చేసుకుంటాడు. కానీ కొన్ని రోజులకే వేశ్య ప్రేమలో పడి ఆమెని పెళ్లిచేసు కుంటాడు. కానీ ఈ విషయాలు ఇంట్లో తెలిసి ఆ కుర్రాడిని తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లిపోతారు.. మళ్ళీ రణ్వీర్ అంటారేంటి? దీంతో ఆ వేశ్య ఏమైందా? ఆ పరిస్థితిని ఎలా అధిగమించింది? ఈ కథ ఎలా కంచికి చేరింది? అన్నది కథ. ఇది వేశ్య కథ కావడంతో 18 ప్లస్ వారికే అనుమతి తో ఆడిన చిత్రమిది.

థియేట్రికల్ రిలీజ్ లో ఈ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. చాలా మంది ప్రేక్షకులు మెచ్చిన చిత్రంగా నిలిచింది. సినిమాలో బోల్డ్ సన్నివేశాలున్నా? అవన్నీ కథలో భాగంగా వచ్చేవి. కమర్శియల్ కోణంలో ఎక్కడా జొప్పించినట్లు ఉండవు. ద్వితియార్ధం ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది. క్లైమాక్స్ ఆశ్చర్య పరుస్తుంది. ఇలా అడుగడుగునా సినిమా కి పాజిటివ్ వైబ్ ఉంది. ఎక్కడా విమర్శలు తలెత్తలేదు. అయితే 18 ఏళ్ల పైబడిన వారికే అనుమతి అంటే? సినిమా పై ఓ రకమైన అభిప్రాయం ఏర్పడుతుంది. కానీ ఈ కథలో మహిళను పరిస్థితులు ఎలాంటి పరిస్థితుల్లో పడుపు వృత్తికి ప్రేరేపిస్తాయి? అన్నది ఎంతో గొప్పగా హైలైట్ అయింది. ఆ సన్నివేశాల్ని ఎంతో హృద్యంగానూ హైలైట్ చేసారు. దీంతో మరో ఆలోచన లేకుండా ఆస్కార్ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది.



## దేవర 2 పైనే అసలు డౌట్.. మళ్ళీ రణ్వీర్ అంటారేంటి?'



: 'దేవర' మొదటి భాగం మంచి వసూళ్లు సాధించినప్పటికీ సినిమా అవుట్‌పుట్ పట్ల ఎన్టీఆర్ పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదనే టాక్ అప్పట్లోనే వినిపించింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ విషయంలో ప్రధానంగా ఎన్టీఆర్ పెర్ఫార్మెన్స్, అనిరుధ్ సంగీతం మాత్రమే ప్లస్ పాయింట్స్ అయ్యాయి. ముఖ్యంగా అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సీన్లను మరో లెవల్‌కి తీసుకెళ్లిందన్న అభిప్రాయమే ఎక్కువగా వచ్చింది. ఇక కొరటాల శివ మేకింగ్‌పై, కథా సరళిపై మిశ్రమ స్పందన రావడంతో 'దేవర 2' ఉంటుందా లేదా అనే అనుమానాలు అప్పట్నుంచే నెలకొన్నాయి. కానీ కొరటాల ఈ ప్రాజెక్టుపై ఇంకా పని చేస్తున్నట్లు టాక్ వస్తోంది. ఇక ఎన్టీఆర్ ప్రస్తుతం హిందీ బిగ్ బడ్జెట్ మూవీ 'వార్ 2' చివరి షెడ్యూల్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా పక్కా 1000 కోట్ల మార్కెట్ కలిగిన బొమ్మగా చెప్పుకుంటున్నారు. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఇంటెన్స్‌గా ఉండబోతుందని ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చేసింది. మరి ఈ మూవీ బ్లాక్‌బస్టర్ అయితే ఆ కలెక్షన్స్ డబుల్ అవ్వొచ్చు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కబోయే సినిమా కూడా భారీ లెవెల్ ప్రాజెక్ట్ అవ్వబోతుంది. ఇది హై వోల్టేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతుందని టాక్. ఇలా వరుసగా 1000 కోట్ల బిజినెస్ గల సినిమాలు లైనప్ చేసుకుంటున్న ఎన్టీఆర్‌కి 'దేవర 2' కూడా అదే స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఇదిలా ఉండగా కొరటాల శివ మాత్రం 'దేవర 2' స్క్రిప్ట్‌పై మళ్లీ మళ్లీ పని చేస్తున్నట్లు సమాచారం. మొదటి పార్ట్‌కు వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా స్క్రిప్ట్‌లో మార్పులు చేయాలని చూస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. అలాగే ఈసారి మళ్ళీ బాలీవుడ్ మార్కెట్‌ను ఫోకస్ చేయాలని డిసైడ్ అయిన కొరటాల, హిందీ ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసేలా కథను ప్లాన్ చేస్తున్నాడట. దీనిలో భాగంగా హిందీ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ కోసం ఓ ప్రత్యేకమైన పాత్రను డిజైన్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే విలన్ పాత్రలో ఫస్ట్ పార్ట్ లో సైఫ్ అలీ ఖాన్ నటించిన విషయం తెలిసిందే. ఇక న్యూ రోల్ కోసం త్వరలోనే రణ్వీర్‌తో చర్చలు జరపనున్నారని కూడా టాక్ ఉంది. అయితే అసలు 'దేవర 2' ఉంటుందా లేదా అన్న అనుమానాల మధ్య రణ్వీర్ సింగ్ పాత్ర ఉంటుందని అంటుండడం నమ్మడానికి కొద్దిగా కష్టంగా ఉంది. ఎన్టీఆర్ క్రేజ్ నార్త్‌లో పెరుగుతుండటంతో బాలీవుడ్ నుంచి బడా హీరోలు ఈ సినిమాలో ఉంటే మరింత ప్లస్ అవుతుందని కొరటాల ఆలోచించి ఉండొచ్చు. ఇక మరోవైపు 'దేవర 2'కి సంబంధించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇంకా రాలేదు. కొరటాల శివ మాత్రం ఎన్టీఆర్‌తో 'దేవర 2' ఉంటుందని ఆ మధ్యం బలంగా చెప్పుకుంటున్నారు. కానీ తారక్ లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్ లో కూడా ఆ నమ్మకం కలగడం లేదు. ఏదేమైనా పూర్తిగా ఎన్టీఆర్ చేతుల్లోనే ఉంది. కొరటాల స్క్రిప్ట్ ను అంతకుమించి అనేలా సెట్ చేస్తే తప్ప సెట్స్ పైకి రాకపోవచ్చు. ఇప్పుడు 'వార్ 2' ఽ 'ప్రశాంత్ నీల్ మూవీ' పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ఈ సినిమా విషయంలో స్పష్టత ఇవ్వొచ్చు. కానీ ఇప్పటివరకు 'దేవర 2' విషయంలో సస్పెన్స్ గాసిప్స్ తప్పవు.

## మెగాస్టార్ తో 157..అనిల్ ముందు బిగ్ ఛాలెంజ్!



మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనిల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. అనిల్ మార్క్ కామెడీ ఎంటర్ టైనర్ ఇది. చిరంజీవి లో కామెడీ టైమింగ్ ని బేస్ చేసుకుని అనిల్ స్టోరీ సిద్ధం చేసాడు. ఈ స్టోరీకి చిరంజీవి ఎంతగా కనెక్ట్ అయ్యారు? అన్నది ఇప్పటికే రివీల్ చేసారు. చాలా కాలం తర్వాత గొప్ప కామెడీ చిత్రం చేస్తున్నట్లు రివీల్ చేసారు. సమ్మర్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అనిల్ ప్రధమార్ధం పై వర్క్ చేస్తున్నాడు. రెండు ఫన్ సీక్వెన్సెస్ ఫైనల్ అయినట్లు తెలిపారు. స్క్రిప్ట్ సహా సన్నివేశాలన్నీ తాము ఊహించిన దానికంటే గొప్పగా వస్తున్నాయని అనిల్ తెలిపాడు. ఇందులో చిరంజీవి ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఇందులో వాస్తవం ఎంతో తేలాలి. అయితే ఈ సినిమాతో అనిల్ ముందు బిగ్ ఛాలెంజ్ కూడా ఉంది. ఇప్పటి వరకూ అనిల్ సినిమాలు ఫెయిల్ అవ్వలేదు. చేసిన సినిమాలన్నీ మంచి ఫలితాలు సాధించాయి. 'పటాస్' నుంచి మొన్నటి 'సంక్రాంతికి వస్తున్నాం' వరకూ అన్ని మంచి వసూళ్లు సాధించిన చిత్రాలే. సంక్రాంతి సినిమా అయితే ఏకంగా 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఆ రకంగా వెంకటేష్ కి తొలి 100 కోట్ల సినిమాతో పాటు 300 కోట్ల క్లబ్ చేర్చిన చిత్రంగానూ రికార్డు సృష్టించింది. ఆ సినిమానే అంత పెద్ద విజయం సాధించిందంటే? మెగాస్టార్ లాంటి స్టార్ హీరో అయితే 157 రేంజ్ ఏంటి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమా 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొత్త రికార్డు నమోదు చేయాలి. మెగా అభిమానుల్లో ఇదే డిస్కషన్ జరుగుతోంది. అనిల్ స్క్రిప్ట్....మెగా ఇమేజ్ తో పెద్ద విషయం కాదన్నది అభిమానుల మాట.




## శేష్ ఇంత లేట్ చేస్తే ఎలా?

ఎవరైనా సరే తాము చేసిన సినిమాలకు వచ్చే రిజల్ట్స్ ను బట్టే నెక్స్ట్ స్టెప్ వేస్తారు. సినిమా మంచి హిట్ అయితే, దాన్ని కాపాడుకోవడానికి అంతకంటే మంచి కథ కోసం కొంచెం ఆలస్యమైనా వెయిట్ చేస్తారు. అదే సినిమా ఫ్లాప్ అయితే మరోసారి అలాంటి ఫ్లాప్ రాకూడదనే ఆలోచనతో మరింత జాగ్రత్త పడతారు. అడివి శేష్ ఇప్పుడు ఆ కోవలోకే వస్తాడు. కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తాడనే పేరు తెచ్చుకున్న అడివి శేష్ నుంచి హిట్2 తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. అంటే శేష్ నుంచి సినిమా వచ్చి రెండేళ్లు దాటి పోయింది. మంచి కంటెంట్ ఉన్న సినిమాలే చేయాలనే రూల్ పెట్టుకుని దానికనుగుణంగానే శేష్ అడుగులేయడంతో తన సినిమాల విషయంలో లేటవుతూ వస్తుంది. ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ఎంతగానో ఆలోచించిన శేష్ ఒకేసారి రెండు సినిమాలను సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం డెకాయిట్, జి2 సినిమాలను సమాంతరంగా పూర్తి చేస్తున్న అడివి శేష్ ఆ సినిమాలను ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. ఆ రెండు సినిమాలూ ఇంకా షూటింగ్ ను పూర్తి చేసుకోలేదు. డెకాయిట్ షూటింగ్ హీరోయిన్ మారడం వల్ల లేటవుతుంది. ముందు శృతి హాసన్ ను హీరోయిన్ గా అనుకున్నారు. కానీ మధ్యలో శృతి తప్పుకోవడంతో మృణాల్ జాయినైంది. క్యాస్టింగ్ ప్రాబ్లమ్ తో డెకాయిట్ లేటవుతుందని టాక్ వినిపిస్తుంది. అందుకే డెకాయిట్ ఇంకా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకోలేదు. దీంతో పాటూ భారీ అంచనాలతో తెరకెక్కుతున్న గూఢచారి2 షూటింగ్ కూడా నత్తనడకనే సాగుతుంది. తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి సమాంతరంగా తెరకెక్కుతుండటం వల్లే షూటింగ్ లేటవుతుందంటున్నారు. ఈ రెండు సినిమాలు 2025లోనే రిలీజవుతాయంటున్నారు ఎప్పుడనేది మాత్రం తెలియడం లేదు. సమ్మర్ వరకు ఏ స్లాట్ ఖాళీగా లేదు. పోనీ, దసరా దీపావళిలో ఏదొక సీజన్ ను చూసుకుందామనుకుంటే పాన్ ఇండియా సినిమాలు ఆల్రెడీ కర్చీఫ్ వేసేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో శేష్ ముందుగా ఏదొక డేట్ ను ఫిక్స్ చేసుకోవడం ఎంతో అవసరం. అయినా శేష్ అంత టాలెంట్ పెట్టుకుని సినిమా సినిమాకీ రెండేళ్ల గ్యాప్ తీసుకోవడం మాత్రం కరెక్ట్ కాదు. దీని వల్ల తన క్రేజ్ ను కాపాడుకోవాలనుకోవడం బానే ఉంది కానీ రెండేళ్ల వరకు శేష్ లాంటి హీరో స్క్రీన్ పై కనిపించకపోతే అందరూ తనను మర్చిపోయే ఛాన్స్ కూడా ఉంది. కాబట్టి ఇకనైనా శేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఆలస్యం చేయకుండా ఉంటే బెటర్.



# ఎమ్మెల్సీ ఫలితాలపైనా మాట మారిస్తే ఎలా

## మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు

విశాఖపట్టణం,మార్చి4: ఏపీలో ఎమ్మెల్సీ ఫలితాల తర్వాత మాట మార్చడానికి కూటమి నేతలకు సిగ్గులేదా అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం అంటూ ఘాటు విమర్శలు చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ మంత్రులు, నేతల ప్రకటనలు చూసి ఆశ్చర్యం వేసింది. రఘువర్మ ఓటమి తరువాత మాకు సంబంధం లేదని అచ్చెన్నాయుడు చెబుతున్నారు. కూటమి నేతలకు మాట మార్చడానికి సిగ్గు లేదా?. ప్రభుత్వ పని తీరుకు ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితం నిదర్శనం. విద్యాశాఖకు మంత్రిగా సీఎం కుమారుడు లోకేష్ ఉన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని మోసం చేశారు. ఏనాడు జీతాలు సరిగా ఇవ్వలేదు. ఉద్యోగుల కడుపు మంటకు నిన్నటి ఫలితాలు నిదర్శనం. రిగ్గింగ్‌కు పాల్పడి పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించారు. ఓటమిని హుందాగా ఒప్పుకోండి. ఎవరు గెలిస్తే వారే మా అభ్యర్థి అని చెప్పడం ఎంత దారుణం. కూటమి తరపున మా అభ్యర్థి రఘు వర్మ అని అనేక సార్లు కూటమి నేతలు చెప్పారు. ఎన్నికల్లో ఎప్పుడూ శ్రీనివాసుల నాయుడు తమ అభ్యర్థి అని కూటమి నేతలు ప్రకటించలేదు. శ్రీనివాసుల నాయుడు కూడా కూటమి తనకు మద్దతు ప్రకటించలేదని స్పష్టం చేశారు. బాబాయి ఏమో.. శ్రీనివాసుల నాయుడు అంటున్నారు.. అబ్బాయి ఏమో.. రఘువర్మ అంటున్నారు. అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు చెప్పిన దాంట్లో ఎవరి మాట నిజం. ఎవరికో పుట్టిన బిడ్డకు మీరు పేరు పెట్టవద్దంటూఎద్దేవా చేశారు.కూటమి పాలనలో రిషికొండ బీచ్‌కు అన్యాయం జరిగింది. ప్రభుత్వ నిర్వాకం వల్ల బ్లూఫ్లాగ్‌ను బీచ్‌లో నుంచి తొలగించారు. ప్రభుత్వం చేతగాని చర్యలు వలన ఉత్తరాంధ్ర జిల్లాలు నష్టపోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ దూరంగా ఉంది అని చెప్పుకొచ్చారు.


# మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత

వరంగల్, మార్చి 4: మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు. మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మాములూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు.ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# గర్జనపుడిలో స్వర్గీయ వరుపుల రాజా ద్వితీయ వర్ధంతి

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం దివంగత నేత స్వర్గీయ వరుపులరాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ప్రతిపాడు మండలం గజ్జనపూడి గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ టిడిపి నాయకులు దాకార పుకృష్ణ. స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో, రాజమండ్రి గౌతమి నేత్రాలయంవారి చరణ్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన వుచిత కంటి వైద్య శిబిరంలో వైద్య సేవలందించారు అందించారు. సుమారు వందమందికి పైగా కళ్ళ పరీక్షలు చేపట్టగా పలువురు శుక్లాల ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి రిఫర్ చేసారు. పలువురుకి కంటి పరక్షలు ప్రకారం కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా అందజేశారు..ఈ




సందర్భంగా టిడిపి నాయకులు దాకారపు కృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ వరుపులు రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా గజ్జనపూడి గ్రామంలో గ స్వామి వివేకానంద యూత్ తదితరుల ప్రోత్సాహంతో ఈ విచిత్ర కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వర్గీయ వరుపుల రాజా వైద్యం,విద్య, పట్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ఈరోజు ఈ నేత్ర శిబిరం చేపట్టామని అన్నారు. దీనికి సహకరించిన వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మంతెనపద్మనాభ రాజు, గ్రామ టిడిపి కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో గొంప గంగరాజు, కట్టా చంటి , గువేరా పల్లా దుర్గ, పల్లా దేవుళ్ళు, పంది శ్రీనివాస్, వెంకటేష్ సతీష్ కుమార్, వీర నాగేశ్వరరావు, పక్కుర్తి శివ, బర్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా

## ఆలపాటి రాజేందప్రసాద్ ఘన విజయం



గుంటూరు,మార్చి4: ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ తరఫున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివా సులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,1 35. 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

# జగన్ ప్రభుత్వంపై విషం చిమ్మే యత్నం

## మండలిలో బడ్జెట్ చర్చలో కుంభ రవిబాబు

అమరావతి,మార్చి4 టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతి సందర్భంలోను గత ప్రభుత్వ విధ్వంసం అంటూ ప్రజల మనస్సుల్లో కాలకూట విషం నింపే ప్రయత్నం చేస్తోందని.. ఎవరిది విధ్వంసం అనేది ప్రజలకు తెలుసునని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు నిప్పులు చెరిగారు.బడ్జెట్‌పై మండలిలో చర్చ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దు?రష్పచారాలను తూర్పారబట్టారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన ప్రగతిని అంకెలు, రుజువులతో సహా వివరించారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని రవిబాబు అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు, కూటమి నేతలు కలిసి రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్‌తోపాటు అనేక హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ఎప్పటిలాగే తన మేనిఫెస్టోను ఏ చెత్తబుట్టలో వేశారో ప్రజలు గమనిస్తున్నారు. విశాల తీర ప్రాంతాన్ని వినియోగించుకుని ఏడు పోర్టులు నిర్మించి రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయడం విధ్వంసమా? ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు విప్లవాత్మక చర్యలు తీసుకోవడమే విధ్వంసమా? ఇక కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా రూ.32వివేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాథమిక విద్యలో మౌలిక వసతులు కల్పించడం విధ్వంసమా? నవరత్నాల ద్వారా డీబీటీ పద్ధతిలో రూ.2.70 లక్షల కోట్లకు పైగా ప్రజల ఖాతాలకు నేరుగా జమ చేయడం విధ్వంసమా? ఆర్బీకేల ద్వారా రైతులకు విత్తనం నుంచి ధాన్యం సేకరణ వరకు సేవలు అందించడం విధ్వంసమా? ఏకంగా 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మాణం చేపట్టడం విధ్వంసమా? 2.36 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకే అందించడం విధ్వంసమా?.. లేక ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బ్జడెట్‌లో కోతవిలు పెట్టిన చంద్రబాబు విధ్వంవిసవికారుడా? ఎవవిరు విధ్వంసకారుడు? ఎవరు విధ్వంసం సృష్టిస్తున్నారో అనేది ప్రజలు ఇప్పటికే గుర్తించారు. టీడీపీ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్ ఆర్థిక అరాచకాన్ని సృష్టిస్తే.. అందులోంచి బయవటకు రావడానికి చంద్రబాబు అధ్యక్షతన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర వ్యవస్థను గాడిలో పెట్టేలా రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ పెట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ అరాచకాలను సరిదిద్దడానికి చంద్రబాబు సమీక్షలు పెడితే ఐదేసి గంటలు పడుతోందన్నారు.

# తిరుమలలో మరోమారు చిరుత సంచారం

## అప్రమత్తంగా ఉండాలని భక్తులకు హెచ్చరిక

తిరుమల,మార్చి4:తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం రాత్రి తిరుపతి జూ పార్కు రోడ్డులో చిరుత సంచరించింది. వేకువజామున ఒంటిగంట సమయంలో గాలిగోపురం సమీపంలోని మెట్ల మార్గంలో సంచరించింది. నడక మార్గంలోకి వచ్చి.. పిల్లిని వేటాడి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సీసీ కెమెరా దృశ్యాలను చూసి దుకాణదారులు షాక్ అవుతున్నారు. చిరుత సంచారం సమాచారంపై మెట్ల మార్గం వద్ద దుకాణదారులు ఫారెస్ట్, టీటీడీ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీ చేయగా.. చిరుత జాడ ఎక్కడా కనిపించలేదు. టీటీడీ అధికారులు నడక మార్గంలో భక్తులను అలెర్ట్ చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకే 12 ఏళ్ల లోపు చిన్న పిల్లలను నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిని ఇచ్చారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు. చిరుత సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనలు గురవుతున్నారు.

# భక్తులకు అండగా పరమాత్ముడు!

## ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మార్చి4: భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు. భగవంతునితో అవిచ్ఛిన్నమైన నిరంతర సాన్నిహిత్యం కలిగిన నాడు మానవుడు నిత్యానంద స్థితిని చేరుకుంటాడు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం విజయం

ఏలూరు,మార్చి4: ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టీడీపీ



కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై పేరాబత్తుల గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు రౌండ్లలోనూ రాజశేఖరం ఆధిక్యంలో నిలిచారు. ఆయన మొత్తం లక్షా 12వేల 331 ఓట్లు సాధించారు. అలాగే పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు 41,268 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో వీర రాఘవులుపై పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతలో నిలిచారు. విజయానికి కావాల్సిన పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లను కూటమి అభ్యర్థి సాధించారు. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో పేరాబత్తుల రాజశేఖరం విజయం ఖాయమైంది.

# వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి నుంచే పోటీచేస్తా

## టీడీపీ మహిళా నేత సుధారెడ్డి

చిత్తూరు,మార్చి4: వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి నుంచే తాను పోటి చేస్తా అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి, టీడీపీ మహిళా నేత సుధారెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల నాటికి చంద్రగిరి రెండు స్దానాలు అవుతాయిని, ఖచ్చితంగా తాను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై పోటీ చేస్తానన్నారు. అవినీతి చేసిన చెవిరెడ్డి చట్టప్రకారం జైలుకు పోతాడన్నారు. చెవిరెడ్డి, ఆయన సతీమణి ఆస్తుల వివరాలను ఇంటింటికి కరపత్రాలు చేసి పంచుతానని హెచ్చరించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద చెవిరెడ్డికి సుధారెడ్డి బహిరంగంగా ఫోన్ చేయగా.. ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. మీడియాతో మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సుధారెడ్డి సవాల్ విసిరారు. 'వచ్చే ఎన్నికలలో చంద్రగిరి నుంచే పోటీ చేస్తా. వచ్చే ఎన్నికల నాటికి చంద్రగిరి రెండు స్దానాలు అవుతాయి. ఖచ్చితంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపైనే నేను పోటి చేస్తాను. చంద్రబాబు గారు ఖచ్చితంగా మహిళగా నాకు అవకాశం ఇస్తారు. అవినీతి చేసిన చెవిరెడ్డి చట్టప్రకారం జైలుకు పోతారు. గత ఐదేళ్ళుగా ఆడవాళ్ళను అవమానిస్తూ వైసీపీ రాజకీయం చేసింది. ఎమ్మెల్యే నానిని ఎదుర్కొనే దైర్యం లేక నామీద ఆరోపణలు చేశారు. చెవిరెడ్డి, ఆయన సతీమణి ఆస్తుల వివరాలను ఇంటింటికి కరపత్రాలు చేసి పంచుతాను. వైసీపీ సోషల్ మిడియాలో నామీద పోస్టర్లు వేయించావు. యాభై లక్షలు లంచం తీసుకున్నానని ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలు ఉంటే బయట పెట్టు' అని సవాల్ విసిరారు. ఐదేళ్ళుగా మఠం భూములను చెవిరెడ్డి దోచుకున్నాడు. మగవాళ్ళు, మగవాళ్లతో పోరాటం చేయాలి. నాని మీద రాజకీయం చేయలేక.. మహిళలైన నామీద ఆరోపణలు చేస్తున్నాడు. ఎన్నికల అఫిడవిట్లో చెవిరెడ్డి ఆస్తులను తప్పుగా చూపించారు. రేపటి నుండి చెవిరెడ్డి అవినీతి పోరాటం చేస్తాను. ముప్పై సంవత్సరాలుగా చంద్రగిరి గెలవకపోయినా.. నియోజకవర్గ కార్యకర్తల పార్టీ కోసం పనిచేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com